క్లుప్తంగా

వైభవంగా కల్యాణ మహోత్సవం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

హనుమంతునిపాడు: మండల పరిధిలోని నందనవనం పంచాయతీ మంగమ్మపల్లి గ్రామంలో వెలసిన మంగమ్మ తల్లి గరటయ్య స్వామి తిరునాళ్ల మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్ఛరణ మధ్య స్వామి కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం రాత్రి పాపిరెడ్డిపల్లి, మంగమ్మపల్లి కుంకుమ బండ్లు ఉత్సాహాలు, విద్యుత్ ప్రభ, సాంస్కృతిక కార్యక్రమాలు, సోమవారం ప్రత్యేక పొంగళ్లు అన్నదానం ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఎక్సైజ్ ఎస్సైగా శ్రీనివాస రావు బాధ్యతల స్వీకరణ



ఎక్సైజ్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాసరావు

సింగరాయకొండ: ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ శ్రీనివాసరావు పదోన్నతిపై ఎక్సైజ్ ఎస్సైగా శనివారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ ఎం శివకుమారి ఆయనకు పదోన్నతి ఉత్తర్వులను స్వయంగా అందజేసి అభినందనలు తెలిపారు.

తిరునాళ్లకు గట్టి బందోబస్తు



నిర్వాహకులతో మాట్లాడుతున్న సీఐ, ఎస్సై

హనుమంతునిపాడు: మండల పరిధి నందనవనం పంచాయతీ మంగమ్మ గరటయ్య స్వామి తిరునాళ్ల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ ఖాజావలి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులతో మాట్లాడారు. తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. ఎస్సై ఎం మాధవరావు, నిర్వాహకులు పాల్గొన్నారు.


ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి



సర్కిల్ పరిధిలోని సిబ్బందితో మాట్లాడుతున్న సీఐ సోమశేఖర్

కొండపి: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని సీఐ సోమశేఖర్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్లో సర్కిల్ సిబ్బందితో డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సిబ్బంది కచ్చితంగా ప్రతిరోజు శారీరక వ్యాయామం చేసి ఫిట్‌నెస్ మెరుగుపరుచుకోవాలని సూచించారు. కేసుల పరిశోధనలో సాంకేతికతను ఉపయోగించాలన్నారు. గ్రామాల్లోని రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్లు కలిగిన వారి కదలికలను గమనిస్తూ నిఘా ఉంచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. సీసీ కెమెరాలపై అవగాహన కల్పించి ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామన్నారు. మర్రిపూడి ఎస్సై రమేష్ బాబు, కొండపి ఏఎస్సై అంకారావు, సర్కిల్ పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు



ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పీసీపల్లి: మండలంలో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెంగళాపురంలో వెలసిన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో, పీసీపల్లిలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో, మార్లెల్లో వెలసిన అభయాంజనేయస్వామి ఆలయంలో, పెద్దర్లపాడు బలిజపాలెం సమీపంలో వెలసిన ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

ఎన్నాళ్లీ పరేషాన్!

- అర్హులకు అందని కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, ఆరోగ్యశ్రీ కార్డులు
- కళ్లు కాయలు కాసేలా ఎదురు చూపులు
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం

కనిగిరిరూరల్:

ప్రజలకు నరకం చూపుతోంది కూటమి ప్రభుత్వం. కేవలం అబద్ధాలు మాత్రమే చెప్తూ పబ్బం గడుపుతోంది. ఇప్పటి వరకు కొత్త తెల్ల రేషన్ కార్డులు మంజూరుకు నోచుకోలేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 10 నెలలు అయినా.. కొత్త రేషన్ కార్డుల కోసం ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయలేదు.. సచివాలయాల్లో దానికి సంబంధించిన వెబ్ సైట్ కూడా తెరుచుకోలేదు. ఫలితంగా కొత్త రేషన్ కార్డుల కోసం వివిధ పథకాల లబ్ధిదారులు.. కొత్త పింఛన్ల కోసం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర విద్యా పథకాల లబ్ధి కోసం విద్యార్థులు ఇలా అనేక మంది పరేషాన్ చెందుతున్నారు. సాంకేతిక కారణాలతో కొత్త రేషన్ కార్డులు రాక కొందరూ.. కార్డులున్నా..కొత్త పెన్షన్లకోసం దరఖాస్తు చేసుకుని అవి మంజూరు కాకా మరి కొందరు సచివాలయాల చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారు. మరో వైపు ఇప్పటికే కార్డులు ఉన్న వారికి ఈ-కేవైసీ ఈనెల 30 వరకు పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం వెల్లడించింది.

వెబ్‌సైట్ ఆగి దాదాపు ఏడాది..

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్లు, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ నిరంతరం సాగేది.. కానీ నేటి కూటమి ప్రభుత్వం ఆ పరిస్థితికి బ్రేక్ వేసింది. ప్రభుత్వం ఆసైట్‌లను ఓపెన్ చేయకుండా నిలుపుదల చేయడంపై పలు విమర్శలు వినవస్తున్నాయి. ఎన్నిక ప్రక్రియ నోటిఫికేషన్ నుంచి అంటే ఏప్రిల్ 18 నుంచి సైట్ ఆపారు. అప్పటి నుంచి నేటి వరకు ఏడాది కావస్తున్నా.. ఇప్పటి వరకు సైట్ తెరుచుకోలేదు. పింఛన్ తీసుకునేందుకు 60 ఏళ్ల దాటిన వృద్ధులు, వికాలాంగత్వం నిర్ధారణతో ధ్రువీకరణ పొందిన దివ్యాంగులు, భర్త చనిపోయిన వితంతువులు, కొత్తగా పెళ్లి అయిన వాళ్ల రేషన్ కార్డుకు దరఖాస్తులు పెట్టుకునేందుకు అవకాశం ఇవ్వక పోవడంతో ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 6 లక్షల 75 వేల మందికి రేషన్ కార్డులు ఉండగా.. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 75, 942 రేషన్ కార్డులు ఉన్నట్లు నివేదికలున్నాయి. కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 86,090 రేషన్ కార్డులు ఉన్నట్లు అధికారిక నివేదికలున్నాయి. ఇవికాక ప్రతి మండలంలో నూతన రేషన్ కార్డులు, పింఛన్ల కోసం అనేక మంది అర్హులైన దరఖాస్తు దారులు సచివాలయాల చుట్టూ, కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తూ కళ్లు కాయలు కాసేలా పది నెలల నుంచి ఎదురు చూస్తున్నారు.



రేషన్ వాహనం

నియోజకవర్గంలో రేషన్ కార్డులు, రేషన్ షాపులు, ఎండీయూ వాహనాల వివరాలు..

మండలం	రేషన్‌కార్డుల సంఖ్య	రేషన్ షాపులు	ఎండీయూ వాహనాలు
కనిగిరి	26,552	54	15
సీఎస్‌పురం	11,987	35	9
హెచ్‌ఎం పాడు	8,621	29	7
వెలిగండ్ల	10,273	28	6
పామూరు	18,341	44	12
పీసీపల్లి	10,316	27	7
మొత్తం	86,090	217	56

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇలా..

గత ప్రభుత్వ హయంలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వలంటీర్ల వ్యవస్థ ద్వారాప్రతి ఇంటికి వెళ్లి ధ్రువీకరణ పత్రాలు తీసుకునే వారే దరఖాస్తు చేసి పింఛన్లు, రేషన్ కార్డులు ఇచ్చే సౌకర్యం ఉండేది. కానీ నేటి కూటమి సర్కార్ పాత పింఛన్ల పంపిణీ తప్పా.. ఇతర ఏ సంక్షేమ పథకాలు అందించిన దాఖలాలు లేవు. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వ పార్టీ నేతలు వారు ప్రకటించిన సూపర్ సిక్స్‌కే సున్నం పెట్టారంటూ తీవ్రంగా మండిపడుతున్నారు.

నాణ్యమైన బేళ్లకు అధిక ధర



రైతులతో మాట్లాడుతున్న వేలం నిర్వహణధికారి సునీల్‌కుమార్

కొండపి: నాణ్యమైన బేళ్లకు అధిక ధర లభిస్తుందని కొండపి వేలం నిర్వహణ అధికారి జి.సునీల్‌కుమార్ అన్నారు. వేలం సందర్భంగా రైతులకు ఆయన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం నిర్వహించిన వేలంలో అనకర్లపూడి, ముప్పారాజుపాలెం, పెరిదేపి, మిట్టపాలెం గ్రామాలకు చెందిన రైతులు 482 బేళ్లను వేలానికి తీసుకురాగా 342 బేళ్లను కొనుగోలు చేసి 140 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.240, సరాసరి రూ.260.65గా నమోదైంది. వేలంలో 17 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని వేలానికి సెలవు ప్రకటించారు.

టంగుటూరు: స్థానిక వేలం కేంద్రంలో శనివారం జరిగిన వేలంలో 105 బేళ్ల తిరస్కరణకు గురయ్యాయి. మల్లవరప్పాడు, గొర్లమిట్ట, మట్టిపాడు, శివపురం గ్రామాలకు చెందిన 455 బేళ్లను తీసుకురాగా 350 బేళ్లను కొనుగోలు చేశారు. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.230, సరాసరి రూ.261.10 నమోదైంది. వేలంలో 19 కంపెనీల వ్యాపారులు పాల్గొన్నారు.

యువత పక్కదారి పట్టొద్దు



యువకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై కిషోర్‌బాబు

పామూరు: యువత డ్రగ్స్, క్రికెట్ బెట్టింగ్‌లు, ఆన్‌లైన్ జూదాలకు దూరంగా ఉండాలని ఎస్సై టి.కిషోర్‌బాబు అన్నారు. స్థానిక డీవీ పార్కులో ఉన్న యువతకు శనివారం ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎంతోమంది యువత తక్కువ సమయంలో రూ.లక్షలు సులభంగా సంపాదించవచ్చనే మోసపూరిత మాటలకు లోనై ఆన్‌లైన్‌లో, ఇతరులతో క్రికెట్ బెట్టింగులు కట్టడం ద్వారా, ఆన్‌లైన్‌లో జూదానికి పాల్పడటం ద్వారా ఆస్తులు పోగొట్టుకుని అప్పులఊబిలో కూరుకుపోతున్నారన్నారు. దీంతో తీవ్ర ఒత్తిడికి గురై దిక్కుతోచని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. కొందరు యువత డ్రగ్స్‌కు అలవాటుపడి జీవితాన్ని ఛిద్రం చేసుకుంటున్నారని, ఇలాంటి దురలవాట్లకు దూరంగా ఉండి జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలన్నారు. మండలంలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్‌లు, ఆన్‌లైన్‌లో జూదం నిర్వహిస్తున్నట్లు గానీ, డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు గానీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ



ప్రతిజ్ఞ చేస్తున్న సూపర్‌వైజర్, నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు

పామూరు: గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు క్రమంతప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనతకు దూరంగా ఉండవచ్చని తద్వారా మెరుగైన ఆరోగ్యం సాధ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎంవీఎస్.పార్వతి, నాయకులు యారవ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని వగ్గంపల్లె ఎస్టీకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికార పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో క్రమం తప్పకుండా గర్భిణులకు పౌష్టికాహారం ఇవ్వాలని, గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత లేకుండా ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిస్తారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులచేత ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రభ కట్టేందుకు జెండా ఏర్పాటు



విద్యుత్ ప్రభ కట్టేందుకు జెండా పాతిన కార్యకర్తలు

పీసీపల్లి: మండల పరిధిలోని వెంగలాపురం సమీపంలో పాలేటి నది ఒడ్డున వెలసిన పాలేటి గంగమ్మ తిరునాళ్లలో వైఎస్సార్ సీపీ తరుపున విద్యుత్ ప్రభ కట్టేందుకు శనివారం పరిమి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు జెండా పాతారు. ఈ సందర్భంగా తొలుత గంగమ్మకు కాటంరాజుకు అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో ఓకే రెడ్డి, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ పోలు జయరాంరెడ్డి, ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, సర్పంచులు పరిమి వెంకటరావు, నల్లగంగుల శ్రీనివాస్యాదవ్, బాబ్రెడ్డి, నాయకులు చెన్నకేశవులు, శ్రీకాంత్, బాలయ్య, నాగేశ్వరావు, వేమూరి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

కిరణ్‌ను కఠినంగా శిక్షించాలి

కొండపి: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సతీమణి భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌ను కఠినంగా శిక్షించాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. ఐటీడీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకరంగా వ్యాఖ్యలు చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా



సయ్యద్ అఫ్సీన్(988)



గోగు మహాలక్ష్మి (971)



కానగాని రేవతి(962)



టి.శ్రీదేవి (960)



షేక్.అకీబ్ (988)



కే.మానస (985)



యన్.వి.అంజలి (985)



ఇర్ల సాయి సరయు (482)



కే.అంజన్‌సాయి (460)



యం.నవీన (460)



పి.నాగమణి (460)



కే.భవాని (457)



పి.సాయిరామ్ (972)



వాయిల రజిత (443)



చుండి దివ్య (965)



ఏ వెంకట సుజాత(906)



పీ.కీర్తి (962)



కుంచాల ప్రవళిక (429)



పసుమర్తి హెప్సిబా (425)



ఏ తేజస్వనీ (987)

కనిగిరిరూరల్: ఇంటర్ ఫలితాల్లో కనిగిరి ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించారు. ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 67 శాతం ప్రథమ సంవత్సర ఫలితాల్లో 30 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పి.రమణారెడ్డి తెలిపారు. హెచ్‌ఈసీలో ఎస్ అభినాష్ రాజ్ (954), ఎంపీఈలో కె.చందు (937) మార్కులు సాధించారు. కస్తూర్బా గాంధీ విద్యార్థులు 79 శాతం, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 84.6 శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 950 మార్కులు, మొదటి సంవత్సరంలో 450 మార్కులు సాధించారు. ఆదర్శ పాఠశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో యామిని 945 మార్కులు, జూనియర్ ఇంటర్‌లో వి.శివలక్ష్మి ఎంపీసీలో 458 మార్కులు సాధించారు. స్థానిక విజేత కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో జి.కీర్తన 990, నజ్మా 989 మార్కులు, సయ్యద్ ఆస్మీన్ 988, కె.రవీంద్రా 985, రోహితా 981, విశ్వనాథ్ 980 సాధించారు. మొదటి సంవత్సరంలో కె.మేనక(463), ఎస్‌కే అప్సర 461 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ పసుపులేటి అరుణోధర్ తెలిపారు. బీఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు మొదటి సంవత్సరం ఫలితాల్లో డి.నాగ గంగా బైపీసీలో 434, ఎంపీసీలో సీహెచ్ రిత్విక్ 465 మార్కులు, ఎస్ భువన 464 సాధించారు. వీరిని కళాశాల యాజమాన్యం, కరస్పాండెంట్‌లు బండి వెంకటేశ్వర్లు, బాల భాస్కర్, నరేంద్ర,షియాజ్, రాంబాబులు అభినందించారు.

సీఎస్‌పురం(పామూరు): ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో శీలంవారిపల్లికి చెందిన కదిరి వెంకటనరసయ్య, లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్లస్2 విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ ఇంగ్లీష్ మీడియంలో గోగు మహాలక్ష్మి 971 మార్కులు సాధించింది. బైపీసీలో కానగారి రేవతి 962 మార్కులు సాధించింది. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో నారు వెంకటేశ్వర్లు 450/470 సాధించాడు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ నాగినేని తిరుపతయ్య అభినందించారు.

పామూరు: సీనియర్ ఇంటర్ ఎంపీసీ ఇంగ్లీష్ మీడియంలో అక్షర జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు షేక్.అకీబ్ 988, కొ్రపాటి మానస 985, ఎన్‌వీ అంజలికుమారి 985 మార్కులతో సత్తాచాటారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో కె.అంజన్‌సాయి 460/470, ఎం నవీన 460/470, పి.నాగమణి 460/470 మార్కులతో సత్తాచాటారు. ఆదిత్య జూనియర్ కళాశాలకు చెందిన ఇర్ల సాయి సరయు జూనియర్ సీఈసీ ఇంగ్లిష్ మీడియంలో 482/500 మార్కులతో సత్తాచాటింది.



రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న విజేత కళాశాల యాజమాన్యం

సత్తాచాటిన కేజీబీవి విద్యార్థులు

జిల్లాలో ఎంపీసీ ఇంగ్లీస్ మీడియం ఉన్న కళాశాలల్లో పామూరు కేజీబీవీ విద్యార్థులు సత్తాచాటారు. సీనియర్ ఇంటర్‌లో టి.శ్రీదేవి 960/1000 మార్కులు, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో కె.భవాని 457 మార్కులు సాధించింది.

మర్రిపూడి: ఇంటర్ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో వెంకట సుజాత 906 సాధించింది. సీఈసీలో వి.సాయిపూజిత 838 సాధించింది. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎం ఈశ్వరమ్మ 410, సీఈసీలో కె.విజయ 454 మార్కులు సాధించారు.

సింగరాయకొండ: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో స్థానిక ఏఆర్‌సీ అండ్ జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. బైపీసీలో పి.సాయిరాం 972 మార్కులు, ఎంపీసీలో 926 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్‌లో కె.కిరణ్ 446, సీఈసీలో కె.వరలక్ష్మి, కె.జయలక్ష్మి 418, హెచ్‌ఈసీలో ఏ మేఘన 424, ఒకేషనల్ కోర్సుల్లో షేక్ సజియా పర్వీన్ 468 మార్కులు సాధించారు. పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థులు ఇంటర్మీడియెట్ ఫలితాలలో 10 మందికి 9 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో వాయిల రజిత 443 మార్కులు సాధించింది.

కొండపి: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో స్థానిక బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. సీనియర్ ఇంటర్‌లో 71 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. చుండి దివ్య బైపీసీలో 965 మార్కులు సాధించింది. ఎంపీసీలో పి.కీర్తి 962 మార్కులు సాధించింది. 900 మార్కులకు పైగా 30 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో 75 మంది పరీక్షలకు హాజరు కాగా 74 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎం శిరీష 449, బైపీసీలో మహేశ్వరి 440 మార్కులు సాధించారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీలో ప్రవల్లిక 429, హెప్సిబా 425 మార్కులు సాధించారు. సీఈసీలో జి.షాదుల్లా 455 మార్కులు సాధించారు.

పొన్నలూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మిశ్రమ ఫలితాలు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 51 మందికి గాను 15 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 45 మందికి గాను 16 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో సీఈసీ విద్యార్థిని కాటా మధురవాణి 472 మార్కులు సాధించింది. ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీలో కె.అభిషేక్ 928 మార్కులు సాధించారు. టంగుటూరు: స్థానిక పోతుల చెంచయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 28 మంది హాజరు కాగా ఏడుగురు ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్ కోర్సుల్లో 32 మంది పరీక్ష రాగా 13 మంది ఉత్తీర్ణులయ్యారు. రెండో సంవత్సరంలో 26 మంది హాజరు కాగా 18 మంది ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్‌లో 37 మందికి 17 మంది ఉత్తీర్ణులయ్యారు.

కొండపి: స్థానిక చాణక్య కళాశాల చెందిన వంకదార దివ్యశ్రీ ఎంపీసీలో 937 మార్కులు, కార్తీక్‌రెడ్డి 925 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీలో రాజకుమార్ 440 మార్కులు సాధించారు. కె.ఉప్పలపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో 10 మంది హాజరు కాగా 8 మంది, సీనియర్ ఇంటర్‌లో 8 మందికి గాను ఏడుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

కనిగిరిరూరల్: ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఎమ్మెస్సార్ కళాశాల విద్యార్థులు ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ ఇంగ్లీష్ మీడియంలో అంపాబత్తుని తేజస్విని 987 మార్కులు సాధించింది. జూనియర్ ఇంటర్‌లో మండాది వెంకట రీతిక 464 మార్కులు, బైపీసీలో గురవర్ధన్ 440 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ టి.వెంకటరెడ్డి తెలిపారు. 44 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.